Andhra prabha 01-22/06/18.



4లో ...

## పర్యావరణ పరిరక్షణకు

# మెట్రో పెద్దపీట

రోజురోజుకూ పెరుగుతున్న వాహనాలు, తదనుగుణంగా లక్షల లీటర్ల మేర ఇంధన వినియోగంతో పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతున్న విషయం తెలిసిందే... కర్బన ఉద్గారాల కారణంగా వాతావరణంలో పెనుమార్పులు చోటుచేసుకుని సమతుల్యత దెబ్బతిని, తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదుకావడంతోపాటు.. అనూహ్యంగా కుండపోతతో భారీ వర్షాలు కురుస్తున్నాయి... నగరంలో తిరుగుతున్న ప్రస్తుత డీజిల్ బస్సుల స్థానంలో త్వరలో ఈ వెహికిల్స్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది...

-ప్రభ న్యూస్, హైదరాబాద్

# పర్యావరణ పరిరక్షణకు మెట్రో పెద్దపీట

**నేటి నుంచి ఈ వెహికిల్స్ అందుబాటులోకి**

**జూమ్‌కార్ సంస్థతో ఒప్పందం**

**ఎన్వీఎస్ రెడ్డి ప్రత్యేక చొరవ**

ప్రభ న్యూస్, హైదరాబాద్ : రోజురోజుకూ పెరుగుతున్న వాహనాలు, తదనుగుణంగా లక్షల లీటర్ల మేర ఇంధన వినియోగంతో పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతున్న విషయం తెలిసిందే... కర్బన ఉద్గారాల కారణంగా వాతావరణంలో పెనుమార్పులు చోటుచేసుకుని సమతుల్యత దెబ్బతిని, తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు, అనూహ్యంగా కుండపోతతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా 650 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన గ్రేటర్‌లో దాదాపు యాభై లక్షల వాహనాలు రోడ్లపై ప్రయాణిస్తున్నట్లు ఓ అంచనా.

ఈ నేపథ్యంలో నగరంలో తీవ్రస్థాయిలో కాలుష్యం నమోదు కావడంతో, పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. విచ్చలవిడిగా పెరుగుతున్న వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సమీకృత ప్రణాళికలు రూపొందించింది. నగరంలో తిరుగుతున్న ప్రస్తుత డీజిల్ బస్సుల స్థానంలో త్వరలో ఈ వెహికిల్స్‌ను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

**మెట్రోతో...**

ప్రపంచంలోనే అతిపెద్ద పీపీపీ ప్రాజెక్టుగా గుర్తింపుపొందిన హైదరాబాద్ మెట్రో రైల్ నిర్మాణంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్న విషయం తెలిసిందే. కాలుష్యరహిత, సుఖవంతమైన ప్రయాణం కోసం నగర ప్రజలు ఎక్కువశాతం మెట్రో రైలు వైపు మొగ్గుచూపుతు న్నారు. కాగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న 30 కిలోమీటర్ల మార్గంలో ప్రతిరోజూ 80వేల మందికి ప్రయాణిసున్నారు. అయితే మెట్రో అందుబాటులోకి వచ్చిన తరువాత ఎక్కువశాతం ప్రజలు వ్యక్తిగత వాహ నాలకు స్వస్తిచెప్పారు. ఈ నేపథ్యంలో నగరంలో కాలుష్య తీవ్రత కొద్దిమేరకు తగ్గినట్టు ఓ అంచనా. కాగా రానున్న కొద్దినెలల్లో మొత్తం మార్గం అందుబాటులోకి వస్తే, రోజుకు 17లక్షల ప్రయాణీకులను చేరవేయా లని, తద్వారా 2024 నాటికి రోజుకు 22 లక్షల మంది ప్రయాణీకులకు చేరువయ్యేందుకు నిర్మాణసంస్థ లక్ష్యంగా నిర్దేశించుకుంది.

**ఈ వెహికిల్ పాలసీ...**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఈ వెహికిల్ పాలసీని తెరపైకి తీసుకువచ్చింది. పాలసీకి సంబంధించిన విధివిధానాలను పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ విడుదల చేశారు. కాలుష్య నివారణలో భాగంగా ఈ వెహికిల్స్‌ను ప్రోత్సహించేందుకు సంస్థలకు, వ్యక్తులకు కొన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు.

**ఎన్వీఎస్ రెడ్డి చొరవ..**

నగరంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇప్పటికే కాలుష్య రహిత ప్రాజెక్టుగా మెట్రో రైల్ గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మెట్రో స్టేషన్లలో దిగిన ప్రయాణీకులకు మెట్రో అనుభూతి కలిగిలా మెట్రో స్టేషన్లలో ఈ వెహికిల్స్‌ను అందుబాటులోకి తేవాలని ఎన్వీఎస్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకోసం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. అయితే ఇంధన వాహనాలతో పోలిస్తే ఈ వాహనాలు 50 ఆదాతో నిర్వహించవచ్చు.

**నేడు ప్రారంభం...**

మెట్రో ప్రయాణీకులకు ఈ వాహనాలు నేటి నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీ భాగంగా హెచ్ఎంఆర్ఎల్, ఎల్అండ్‌టీఎంఆర్‌హెచ్ఎల్ సంస్థలు సెల్ఫ్ డ్రైవ్ కార్లకు పేరుపొందిన సంస్థగా గుర్తింపు పొందిన జూమ్‌కార్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ నేపథ్యంలో నేటి ఉదయం 11.30గంటలకు మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద ఈ వెహికిల్స్‌ను హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రారంభించనున్నారు.